క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చందర్

గోదావరిఖని: పాలకుర్తి మండలంలోని కుక్కలగూడూర్ మండలానికి చెందిన ముదిరాజ్ కులస్తులు పలువురు బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు బాదర వేన చంద్రయ్య ఆధ్వర్యంలో కూన గురువయ్య, చొప్పరి వెంకటేష్, కూన మొగిలి, తిప్పని గురవయ్య, శంకరయ్య, నర్సయ్య, రాజయ్య, గట్టయ్య, శంకరయ్య, బాలరాజు, అంజయ్య, లక్ష్మయ్యతో పాటు వంద మంది పార్టీలో చేరారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్‌రావు, పెద్దంపేట్ ఎంపీటీసీ కొలిపాక శరణ్య, సర్పంచులు కోల లత, ముదిరాజ్ సంఘం ఇన్‌చార్జి అధ్యక్షుడు జిట్టవేన ప్రశాంత్, ఉపాధ్యక్షుడు దండు రవీందర్, బీఆర్‌ఎస్ నాయకులు నారాయణదాసు మారుతి పాల్గొన్నారు.

ఎన్టీపీసీలో హిందీ పక్షోత్సవాల ముగింపు



హిందీ పక్షోత్సవాల్లో సీజీఎం పాండు

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండంలో హిందీ పక్షోత్సవాల ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. బుధవారం రాత్రి పర్మనెంట్ టౌన్‌షిప్‌లోని కాకతీయ ఏసీ హాలులో జరిగిన కార్యక్రమంలో రామగుండం–తెలంగాణ ప్రాజెక్టు చీఫ్ జనరల్ మేనేజర్ కేదార్ రంజన్ పాండు పాల్గొన్నారు. పక్షోత్సవాల సందర్భంగా నిర్వహించిన పలు పోటీల విజేతలకు బహుమతి అందజేశారు. జనరల్ మేనేజర్లు అతుల్ కమలాకర్ దేశాయ్, అర్పన్ దాస్‌గుప్తా, అనిల్ కుమార్ వేముల, దీప్తి మహిళా సమితి సభ్యురాళ్లు, వివిధ యూనియన్ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



సుల్తానాబాద్: సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకు కాలనీల్లో దోమల స్ప్రే చేస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత, కమిషనర్ మల్లికార్జున్ తెలిపారు. మున్సిపల్ పరిధిలో గురువారం కాలనీల్లో ఆటో ట్రాలీ ద్వారా స్ప్రే చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు పలు కాలనీల్లో ముందు జాగ్రత్త చర్యగా స్ప్రే చేస్తున్నట్లు తెలిపారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రజలదేనన్నారు.

వైభవంగా పద్మనాభస్వామి వ్రతం



వ్రతంలో పాల్గొన్న భక్తులు

సుల్తానాబాద్‌రూరల్: మానేరు నదీతీరాన స్వయంభూగా వెలసిన మానేటి రంగనాయక స్వామి ఆలయంలో అర్చకులు మనోహరాచార్యులు, రాజ్‌కుమారాచార్యులు గురువారం నిర్వహించిన అనంతపద్మనాభస్వామి వ్రతం వైభవంగా జరిగింది. భక్తులు కోటివత్తుల దీపోత్సవం నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. సర్పంచ్ విజేందర్, ఆలయకమిటీ సభ్యులు సత్యనారాయణ, ధర్మారెడ్డి, మహేందర్‌రెడ్డి, దామోదర్ పాల్గొన్నారు.

నేడు మంథనిలో ఆరోగ్య మేళా

మంథని: ఆయుష్మాన్ భవ కార్యక్రమంలో భాగంగా మంథని సామాజిక వైద్యశాలలో శుక్రవారం ఆరోగ్య మేళా నిర్వహించనున్నట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ కంది శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. జనరల్ మెడిసిన్, స్త్రీ, గర్భ సంబంధిత, పిల్లల, శస్త్ర చికిత్స, ఎముకల విభాగం, కంటి మానసిక, చర్మ వ్యాధులు, శ్వాస సంబంధిత వ్యాధుల నిపుణులతో వైద్యసేవలు అందిచనున్నట్లు పేర్కొన్నారు.

వాగు దాటేదెలా?

- చిన్నపాటి వర్షానికే ఉధృతంగా ప్రవహిస్తున్న బండలవాగు
- పంట పొలాలకు వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్న రైతులు
- కాజ్‌వే నిర్మించాలని విజ్ఞప్తి



తాడుసాయంతో వాగు దాటుతున్న రైతులు (ఫైల్)

కమాన్‌పూర్: చిన్నపాటి వర్షం పడితే చాలు.. ఆ వాగు పొంగిపొర్లుతోంది. పంట పొలాలకు వెళ్లే రైతులు, కూలీలు వాగు దాటేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని గుండారం గ్రామపంచాయతీ పరిధిలోని రాజాపూర్ మీదుగా పంటపొలాలకు వెళ్లే రహదారి మధ్యలో ఉన్న బండలవాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడంతో రైతులు కూలీలు, గీత కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుట్టకు వెళ్లే సమీపంలోని ఆర్‌ఎస్‌బీ కెనాల్ వరకు రోడ్డు నిర్మాణం కోసం 2018లో రూ.2కోట్ల7 లక్షలను అప్పటి ఎమ్మెల్యే పుట్ట మధు ఉన్న సమయంలో నిధులు మంజూరు చేయించారు. కాగా ఈ నిధులతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. నిధులు సరిపోక కమాన్‌పూర్ ఎక్స్‌రోడ్డు నుంచి బండలవాగు సమీపం వరకు బీటీరోడ్డు పనులు పూర్తిచేశారు. వాగుపై కాజ్‌వే నిర్మాణంతో పాటు వాగునుంచి డీ–83 కెనాల వరకు మరో కిలోమీటర్ వరకు బీటీరోడ్డు నిర్మాణ పనులు చేయాల్సి ఉంది.

వాగు పారితే ఇంటికే..

మంగపాట రోడ్డు మధ్యలో ఉన్న బండలవాగు చిన్నపాటి వర్షం పడితే వరదతో రైతులు, కూలీలు, గీత కార్మికులు దాటలేకపోతున్నారు. వేసవిలో సైతం గుండారం రిజర్వాయర్‌కు ఎస్సారెస్పీ, ఎల్లంపల్లి నుంచి టూటీఎంసీ పైపులైన్ నుంచి నీరు వదిలితే రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమట్టంతో నిండి మత్తడి దూకితే రైతులు ఇబ్బంది పడుతున్నారు.

నీటి విడుదల చేయకపోవడంతోనే..

గుండారం రిజర్వాయర్ నుంచి ఆర్‌ఎస్‌బీ కెనాల్‌కు నీరు విడుదల చేయకపోవడంతో రిజర్వాయర్ నిండి అలుగుపారుతుండటంతో బండలవాగు వద్ద వరదనీటి ప్రవాహంతో ఇబ్బందులు పడాల్సి వస్తోందని రైతులు తెలుపుతున్నారు. గతంలో వాగులో పశువులు కొట్టుకుపోయి మృతిచెందాయి. కెనాల్‌కు నీటిని విడుదల చేస్తే ఇబ్బందులు తప్పుతాయని అధికారులకు చెప్పినా.. పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు.

తాడుసాయంతో దాటుతున్నాం



వర్షాకాలంలో బండలవాగు పారితే వాగు దాటేందుకు రైతులు, కూలీలు ఇబ్బంది పడుతున్నారు. గతంలో వాగులో పశువులు కొట్టుకుపోయి మృతిచెందాయి. తప్పనిసరి పరిస్థితుల్లో తాడు సాయంతో వాగుదాటి పొలం పనులకు వెళ్తున్నాం.

– తోట మల్లేశ్, రైతు, రాజాపూర్

నిధులు కేటాయించాలి



బండలవాగుపై కాజ్‌వేతో పాటు కెనాల్ వరకు రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించాలి. రైతులు, కూలీలు, గీత కార్మికులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి. వెంటనే బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు చేపట్టాలి.

– ఆకుల ఓదెలు, సర్పంచ్, గుండారం

చెత్త, ముళ్లపొదలతో నిండిన డ్రైనేజీ



యైటింక్లయిన్‌కాలనీ: రామగిరి మండలం వెంకట్రావుపల్లి గ్రామ పంచాయతీ పరిధి కేకేనగర్‌లో నిర్మించిన ప్రధాన మురికి కాలువతో పాటు ఇళ్ల మధ్యలో ఉన్న చిన్న కాలువలు సైతం చెత్తాచెదారంతో పాటు ముళ్ల పొదలతో నిండి ఉన్నాయి. దీంతో వర్షాకాలం కావడంతో దోమలు, ఈగలు పెరిగి వివిధ రకాల వ్యాధుల బారిన పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. గ్రామానికి ఎన్నికలు నిర్వహించకపోవడంతో పాలకవర్గం లేక గ్రామ అభివృద్ధి కుంటుపడిందని ప్రజలు అంటున్నారు. ప్రభుత్వం స్పెషల్ అధికారులను నియమించిన.. వారు నామమాత్రంగానే వచ్చి పోతున్నారని, ఎలాంటి అభివృద్ధి పనులు జరగడంలేదని అసహనం వ్యక్తం చేశారు. మురికి కాలువలను శుభ్రం చేయించాల్సిన గ్రామ పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా ఉండడంతో కాలువలన్నీ ముళ్లపొదలతో నిండి పోయాయన్నారు. ఇప్పటికైనా గ్రామానికి సంబంధించిన అధికారులు, సిబ్బంది స్పందించి మురికి కాలువల్లో పేరుకుపోయిన చెత్త, ముళ్లపొదలను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బీఆర్‌ఎస్ పథకాలతో పేదల బతుకుల్లో వెలుగు



ఇంటింటా ప్రచారం చేస్తున్న శ్రీకాంత్‌గౌడ్

ఓదెల: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేదల బతుకుల్లో వెలుగులు నింపాయని బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని పిట్టలఎల్లయ్యపల్లెలో ఆయన ఇంటింటా ప్రచారం చేశారు. పెద్దపల్లిలో బీఆర్‌ఎస్ తరఫున పెద్దపల్లి ఎమ్మెల్యేగా దాసరి మనోహర్‌రెడ్డి హ్యాట్రిక్ గెలుపు సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. రైతులు కాంగ్రెస్‌కు ఓటేస్తే మూడుగంటలే కరెంట్ వస్తుందని, బీఆర్‌ఎస్‌కు వేస్తే మూడుపంటలకు కరెంట్ సరఫరా అవుతుందన్నారు. ఎమ్మెల్యే దాసరికి ఓటేసి గెలిపించాలని కోరారు. హరిపురం సర్పంచ్ గుండేటి మధు, గ్రామశాఖ అధ్యక్షుడు వేల్పుల శేఖర్, నాయకులు పిట్టల అరుణ్, గట్టు మహేశ్, అంజన్‌రెడ్డి, పెండం శ్రీకాంత్, కందుల శ్రీనివాస్, తిరుపతి, అనిల్ పాల్గొన్నారు.

అభివృద్ధిలో రాష్ట్రం ముందంజ

- ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి
- మూడు గ్రామాల్లో ప్రచారం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

జూలపల్లి: అభివృద్ధిలో దేశంలోనే రాష్ట్రం ముందంజలో ఉందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. మండలంలోని నాగులపల్లె నుంచి భూపాలపట్నం వరకు రూ.1.60కోట్లతో చేపట్టనున్న తారురోడ్డు నిర్మాణానికి గురువారం ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం నాగులపల్లె, చీమలపేట, తేలుకుంట గ్రామాల్లో ఇంటింటా తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎన్నికల సభలో మాట్లాడారు. గ్రామాలను అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేసిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. ఇతర పార్టీల నాయకుల కల్లిబొల్లి హామీలతో మభ్యపెట్టే వారిని నమ్మొద్దని, రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ మళ్లీ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రమేశ్, సర్పంచులు పొలవేని వీరయ్య, తొంటి పద్మబుచ్చయ్య, పద్మశ్యాం, ఎంపీటీసీలు కత్తెర్ల శ్రీనివాస్, సర్పంచులు సంతోష్‌రావు, తిరుపతి, ఎల్లయ్య, కొత్తరవి, తమడవేని మల్లేశం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కంది చుక్కరెడ్డి, కుంట రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె

ముత్తారం: ముత్తారం ఎంఆర్‌సీ కార్యాలయం మధ్యాహ్న భోజన నిర్వాహకులు చేపట్టిన సమ్మె గురువారం తొమ్మిదో రోజు కొనసాగింది. మధ్యాహ్న భోజన నిర్వాహకులు తమ డిమాండ్ల పరిష్కారం అయ్యే వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. ప్రభుత్వం తమ సమస్యలను, సమ్మెను పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన నిర్వాహకులు రాధమ్మ, భాగ్యలక్ష్మి, రాజేశ్వరి, లక్ష్మి పాల్గొన్నారు.

చామనపల్లిలో వైద్య శిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

ధర్మారం: మండలంలోని చామనపల్లి గ్రామంలో మేడారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో అనారోగ్యానికి గురైన వారికి పరీక్షలు చేసి మందులు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతి, ఎంపీటీసీ శ్రీనివాస్, వైద్యాధికారి అనుదీప్, గౌతం, ఏఎన్‌ఎం కరుణ పాల్గొన్నారు.

అక్టోబర్ 1న ఉద్యమకారుల డిక్లరేషన్

ఓదెల: హైదరాబాద్‌లో అక్టోబర్ 1న ఉద్యమకారుల డిక్లరేషన్‌ను రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ప్రకటిస్తారని ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్యయాదవ్ తెలిపారు. మండలంలోని కొలనూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం కోసం అలుపెరగని పోరాటం చేసి నష్టపోయిన ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులు 1న జరిగే డిక్లరేషన్ కార్యక్రమానికి అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. చింతకుంట వెంకటరెడ్డి, తోట రాములు, కరుణాకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, అమ్ముల శంకర్, పంజాల తిరుపతిగౌడ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ టీచర్‌కు సన్మానం



కోల్‌సిటీ: గోదావరిఖనికి చెందిన ఓదెలు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పదోన్నతి పొందిన సందర్భంగా పట్టణంలోని పీజీ కాలేజీ గ్రౌండ్‌లో గురువారం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు.

ఆస్పత్రుల్లో పండ్లు పంపిణీ



పండ్లు పంపిణీ చేస్తున్న ఆర్‌ఎంవో

కోల్‌సిటీ: గోదావరిఖనిలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి(జీజీహెచ్)లో గురువారం ఇన్ పేషెంట్లకు ఆర్‌ఎంవో తిరుమలేశ, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఫరీద్ పండ్లు పంపిణీ చేశారు. తంజీమ్ ఈ పాసబన్ ఈ మిల్లత్ సంస్థ ఆధ్వర్యంలో మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. సంస్థ ప్రతినిధులు ఎస్‌డీ బద్రుద్దీన్, ఎం.ఏ రహీం, ఎండీ రషీద్, ఎండీ ఫిరోజ్, ఎండీ రఫీ, ఎస్‌డీ కలీమ్, ఎస్‌డీ యాకూబ్ పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌లో..

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ముస్లింలు రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్ పంపిణీ చేశారు. గురువారం మిలాదున్ నబీ, మహ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా పంపిణీ చేసినట్లు తెలిపారు.

జూలపల్లిలో..

జూలపల్లి: మండల కేంద్రంతో పాటు వడుకాపూర్, పెద్దాపూర్ గ్రామాల్లో మిలాద్ ఉన్ నబీ పండుగ జరుపుకున్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్, ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, వైస్ చైర్మన్ మొగురం రమేశ్, సర్పంచులు నర్సింహయాదవ్ శుభాకాంక్షలు తెలిపారు.

కమాన్‌పూర్‌లో..

కమాన్‌పూర్: మండల కేంద్రంలో ముస్లింలు గురువారం మిలాద్ ఉన్ నబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మసీద్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేసి యువకులు బైక్‌లతో ర్యాలీ నిర్వహించారు. మతీన్‌ఖాన్, షేర్‌ఖాన్, జాకీర్, సోహైల్, గౌస్, రఫీక్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦ నేడు జీపీ భవనం ప్రారంభం

ఓదెల: మండలంలోని నాంసానిపల్లె గ్రామపంచాయతీ పక్కాభవనాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభిస్తారని బీఆర్‌ఎస్ మండలం అధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరు కావాలని ఆయన కోరారు. మండలంలోని గుండ్లపల్లె, మడక, కనగర్తి గ్రామాల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్‌ఎస్ ఇంటింటా ప్రచారం జరగుతుందని ఆయన పేర్కొన్నారు.

✦ కాల్వశ్రీరాంపూర్‌లో..

కాల్వశ్రీరాంపూర్: ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావు శుక్రవారం కాల్వశ్రీరాంపూర్ మండలానికి రానున్నట్లు ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్, జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంతోపాటు మల్యాలలో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాలను ఎమ్మెల్సీతోపాటు ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. కాల్వశ్రీరాంపూర్‌లో పద్మశాలీ కమ్యూనిటీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారన్నారు.

✦ బీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధిగా ఎల్లయ్య

గోదావరిఖనిటౌన్: బీఆర్‌ఎస్ రామగుండం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధిగా దాసరి ఎల్లయ్యను నియమించారు. తన నియామకానికి కృషి చేసిన ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పార్టీ పెద్దలకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

✦ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా శ్యాంసుందర్‌రెడ్డి

సుల్తానాబాద్: మండలంలోని చిన్నబొంకూర్ గ్రామానికి చెందిన మావురపు శ్యాంసుందర్ రెడ్డిని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా నియమించినట్టు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలుక సతీశ్ ఉత్తర్వులు అందజేశారు.

✦ ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడిగా నవీన్

రామగిరి: ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడిగా సెంటినరీకాలనీ వకీల్‌పల్లి ప్లాట్స్‌కు చెందిన మోత్కూరి నవీన్‌ను రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ నియమించారు.

✦ పీఏసీఎస్ ఆధ్వర్యంలో త్వరలో మీసేవా కేంద్రం

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయం ఆధ్వర్యంలో కొన్నిరోజుల్లో మీసేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్‌రావు తెలిపారు. గురువారం పీఏసీఎస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో చైర్మన్ మట్లాడారు. సొసైటీలో 318 మంది రైతులకు రూ.కోటికి పైగా పంట రుణమాఫీ జరిగిందన్నారు. కొన్నిరోజుల్లో రూ.లక్షలోపు ఉన్న రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. సమావేశంలో సీవో తిమ్మరాజు సంతోష్‌కుమార్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

✦ స్వామినాథన్ మృతికి సంతాపం

మంథని: ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త, హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ మృతికి న్యాయవాది శశిభూషణ్ కాచే సంతాపం వ్యక్తం చేశారు. స్వామినాథన్ అకాల మరణం వ్యవసాయ రంగానికి తీరని లోటన్నారు.

గణనాథునికి ప్రత్యేక పూజలు



జూలపల్లి: ప్రత్యేక పూజల్లో భక్తులు



జ్యోతినగర్: పూజల్లో సీఐ చంద్రశేఖర్‌గౌడ్

జూలపల్లి: వినాయక నవరాత్రి ఉత్సవాలు పూర్తి చేసుకున్న విఘ్నేశ్వరునికి గురువారం ప్రత్యేక పూజలు చేసి నిమజ్జనానికి తరలించారు. స్థానిక నాయీబ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపంలో ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు దండె వెంకటేశం పూజలు చేశారు. పూజల్లో వేణు, శ్రీను, రాజయ్య, అభి, చంద్రమౌళి, రాజేశం ఉన్నారు.

జ్యోతినగర్: గణపతి నవరాత్రోత్సవాల అనంతరం నిమజ్జనానికి బయలు దేరిన గణనాయకుడికి రామగుండం సీఐ చంద్రశేఖర్‌గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు. గురువారం ఎన్టీపీసీ రామగుండంలోని కాకతీయనగర్‌లోని వినాయక మండపంలో పూజలు చేశారు. మేడిపల్లి సెంటర్‌లోని పలు వినాయకులను గంగమ్మ ఒడికి తీసుకెళ్లి నిమజ్జనం చేశారు.

కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటా కేటాయించాలి



మాట్లాడుతున్న శంకర్, కిరణ్‌రెడ్డి

రామగిరి: సింగరేణి సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటా కేటాయించాలని ఐఎన్‌టీయూసీ కాంట్రాక్ట్ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఉడుత శంకర్, జిల్లా కోఆర్డినేటర్ బండ కిరణ్‌రెడ్డి డిమాండ్ చేశారు. సెంటినరీకాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ లేకుండా సంస్థకు లాభాలు రాలేదన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని, అన్ని విభాగాల్లో కాంట్రాక్ట్ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వం పర్మినెంట్ కార్మికులకు 32శాతం లాభాల వాటా ప్రకటించినట్లుగా కాంట్రాక్ట్ కార్మికులకు 32శాతం లాభాల వాటా ప్రకటించాలని డిమాండ్ చేశారు. మల్లారి మల్లారెడ్డి, మల్లేశ్, బుద్దార్థి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పేరుకే తెలంగాణ క్రీడా ప్రాంగణం



రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని గోలివాడ గ్రామంలో క్రీడా మైదానం లేకుండానే ప్రభుత్వ పాఠశాల ప్రహరీ పక్కనే తెలంగాణ క్రీడా ప్రాంగణం పేరుతో బోర్డును తగిలించడం విమర్శలకు దారి తీస్తోంది. క్రీడా ప్రాంగణం అంటూ ఏర్పాటు చేసిన బోర్డు వెనుకాలే ప్రభుత్వ పాఠశాల బోర్డు స్పష్టంగా కనిపిస్తుండడం గమనార్హం. అదేవిధంగా మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో కూడా పంట పొలాల్లో తెలంగాణ క్రీడా మైదానం బోర్డు ఏర్పాటు చేసిన విషయం గతంలో సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన విషయం తెలిసిందే.

ప్రజా సంక్షేమాన్ని విస్మరించారు



ఇంటింటి ప్రచారంలో దాసరి ఉష

పెద్దపల్లిరూరల్: సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమాన్ని విస్మరించారని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష అన్నారు. మండలంలోని నిట్టూరు గ్రామంలో గురువారం ఇంటింటా ప్రచారం చేశారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. విద్యావంతులైన యువతకు ఉపాధి, ఉద్యోగాలను అందించలేదని, పేదలకు విద్య, వైద్యం ఉచితంగా అందించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. బీఎస్పీ అధికారంలోకి వస్తే అందించే సంక్షేమ పథకాలు వివరించేలా ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. నాయకులు గోపాల్, ఎండీ.రియాజ్, అరుణ, ఎనగందుల విజయ, సువర్ణ, రాజమ్మ, రాధ, శ్రావణి, సుగుణ, ఎనుగందుల పద్మ ఉన్నారు.